విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 26, జూన్ -2025 4 పేజీలు

రామతీర్థంలో వేలాదిమంది భక్తులు సమస్త స్నానాలు

విశాలాంధ్ర - విడవలూరు : శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం రాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం మూడు గంటల నుండి వేలాది మంది భక్తులు సముద్ర స్థానాలు చేశారు. రోజుల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మల్లికార్జున రెడ్డి ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ గుమస్తా, వెంకటేశ్వర్లు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రెండు నెలల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు,ఆధార్ కార్డులు అందజేత

గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు విధిగా పౌష్టిక ఆహారం అందించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో గిరిజన సంక్షేమ శాఖ ,స్త్రీ శిశు సంక్షేమ శాఖలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన అందరికీ రానున్న రెండు నెలల కాలంలో రేషన్ కార్డులు ఆధార్ కార్డులు అందజేసి వారికి ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అవసరమైన చోట బోరింగ్లు వేసి మంచినీటి వసతిని ఏర్పాటు చేయాలన్నారు. ఏ మారు మూల గ్రామంలో కూడా త్రాగునీటి కొరత రాకూడదన్నారు. జిల్లాలో సుమారుగా 2900 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయన్నారు. బాలింతలు 13 వేల మంది,గర్భిణీ స్త్రీలు12 వేల మంది, మూడు నుంచి ఆరు సంవత్సరంలో వయసు గల పిల్లలు సుమారుగా 52,000 మంది ఉన్నారన్నారు అంతేకాకుండా ఏడు నెలల నుండి మూడు సంవత్సరముల వయసుగల పిల్లలు 65 వేల మంది ఉన్నారన్నారు. అంగన్వాడి కేంద్రాలలో మంచి పౌష్టికాహారం ఇస్తున్నారని అందరికీ తెలియాలని తద్వారా పిల్లల తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడి టీచర్లకు తరచూ ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహించి వారిని బాధ్యతాయుతంగా పనిచేసేలా చూడాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన అందరికీ పౌష్టికాహారం అందించేలా చూడాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని దానికి గాను ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వందన్ వికాస్ కేంద్రం ఒకటే పనిచేస్తుందని ఆ సంఖ్యను పెంచి 20 కేంద్రాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అంగన్వాడీ టీచర్లకు గతంలో ఉపాధి హామీ పథకం కూలీల కన్నా తక్కువ జీవితం ఉండేదని నేడు జీతం పెంచడంతోపాటు గ్రాడ్యుటిని కూడా ప్రభుత్వం అందజేస్తున్నదని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే కోడి గుడ్లు, పాలు నాణ్యతగా ఉండాలని లేనిచో సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరిజన బాలికలు బాలురు కనీసం 10 నుంచి ఇంటర్మీడియట్ తరగతి చదివే వరకు వారిని ప్రోత్సహించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కేవలం గిరిజనుల అభివృద్ధికి ఏర్పాటు చేయడం జరిగింది అని ఆమె అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్లలో బాధితులకు భరోసా కల్పించేవిధంగాచర్యలు తీసుకోవాలని వారికి

2

మంత్రి సంధ్యారాణితో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:గిరిజన సంక్షేమ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భేటీ అయ్యారు. నెల్లూరు నగరంలోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసానికి మంత్రి సంధ్యారాణి విచ్చేశారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో గిరిజనులకు, అంగన్వాడీలకు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అసంపూర్తిగా వున్న 23 అంగన్ వాడి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ఆమెకు మెమొరాండం సమర్పించారు. కోవూరు, ఇందుకూరుపేటలలో ఐసిడిఎస్ కార్యాలయాలతో పాటు మరికొన్ని అంగన్ వాడి కేంద్రాలకు మంతులు చేయించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని 13 అంగన్ వాడి కేంద్రాలలో టాయిలెట్స్, మరో 12 అంగన్ వాడి కేంద్రాలలో తాగునీటి సౌకర్యం కోసం అవసరమైన 6 లక్షల 72 వేల రూపాయల నిధులు త్వరగా మంజూరు చేయాలని కోరారు. చంద్రశేఖంపురంలోని ఏకలవ్య పాఠశాల అభివృద్ధికి 3 కోట్ల 63 లక్షలు, అసంపూర్తిగా వున్న ఇందుకూరుపేట ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులుకు 34 లక్షల

2

రప్పా..రప్పా పార్టీ..గొడ్డలి గుర్తు పెట్టుకో జగన్

– మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి హితవు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: వైసీపీ పార్టీ పేరును ఇక నుంచి రప్పా..రప్పా పార్టీ..గుర్తు గొడ్డలి అని పెట్టుకోసైకో మనస్తత్వం కలిగిన జగన్ రెడ్డి పార్టీకి అవే కరెక్ట్ అని మాజీ మంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు. నెల్లూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత సోదరుడు సింగయ్యది జగన్ రెడ్డి చేసిన హత్యే అని ఆరోపిస్తూ జగన్మోహన్ రెడ్డి పై జాతీయ ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు. దళితుల ప్రాణాలు తీయడం వైసీపీకి మొదటి నుంచి అలవాటేనన్నారు. సెన్సేషనల్ లిక్కర్ స్కామ్‌ను డైవర్ట్ చేసేందుకే జగన్ రెడ్డి నీచరాజకీయాలు ఊళ్లోళ్ల ప్రాణాలు తీసేసే వ్యక్తికి ప్రాణభయమనడం విడ్డూరమేనన్నారు. జగన్ రెడ్డి కార్యక్రమానికి పోలీసులుఅనుమతిచ్చింది రెంటపాళ్లలోఅది కూడా 3 కార్లు వంద మందికి మాత్రమే కానీ జగన్మోహన్ రెడ్డి9 గంటల సేపు 80 కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించి ముగ్గురు ప్రాణాలను బలితీసుకున్నారన్నారు. రెంటపాళ్లకు వెళ్లింది బెట్టింగ్‌లో నిండా మునిగిపోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావుక ుటుంబాన్ని పరామర్శించేందుకు 2024 జూన్ 9న జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయం లోనే ఆయన ప్రాణాలు తీసుకున్నాడు.దళితుల ప్రాణాలు బలితీసుకోవడం వైసీపీ నాయకులకు

2

జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని జీవో.నెం.1 ని అమలు చేయాలి :ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అఖిల భారత విద్యార్థి సమాఖ్య నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అనేక పాఠశాలలకు గుర్తింపు లేదన్నారు. టెక్నో,ఈ- టెక్నో, ఒలంపియాడ్ స్కూళ్లకి ముందు ముద్దు పేర్లు పెట్టుకొని లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా పాఠ్యాంశ పుస్తకాలను, యూనిఫామ్, బెల్టు,తదితర సామాగ్రినివేలరూపాయలకు అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా కార్పొరేట్ కళాశాలలో నీట్, జేఈఈ మెయిన్స్,పేర్లతో విద్యను వ్యాపారంగా మార్చేశారన్నారు. ఎక్కడా కూడా విద్యా హక్కు చట్టం అమలు చేయకపోగా చట్టాలను వారి చుటాలుగా మార్చుకొని విద్యాశాఖ అధికారులకు తాయిలాలు సమర్పించుకొని వారిపబ్బంగడుపు కుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు నెల్లూరు నగరంలో అనేక పాఠశాలలకు గుర్తింపు లేకపోయినా, నెల్లూరు నగరం నడిబొడ్డులో పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటికి అనుమతులు లేకపోయినా జిల్లా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తుం డటం చాలా బాధాకరమైన విషయం అని తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల దోపిడీలపై మండలాల్లో ఉన్నటువంటి మండల

2

కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నోటరీ స్టాంపులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కావలి : కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తక్షణం నోటరీ స్టాంపులు ఏర్పాటు చేయాలనిజిల్లా రిజిస్ట్రార్ ఎ. బాలాంజనేయులుకు కావలి న్యాయ వాదులు వినతి పత్రాన్ని అందజేశారు..ప్రతి విద్యాసంస్థలో చదివే విద్యార్థులకు బయోడేటా ఆన్ లైన్ చేస్తున్నారు. అటువంటి సమయంలో అడ్రసు మార్పు , చేర్పులు, పేరు సవరణలు సమర్పించే సమయం లో నోటరీ ప్రమాణ పత్రం చాలా అవసరం. అలాగే జనన మరణ సర్టిఫికెట్ పొందే సమయంలో ఈ నోటరీ ప్రమాణ పత్రం చాలా అవసరం. దీనికి నోటరీ స్టాంపులు చాలా అవసరం....అలాగే ప్రజలకు, న్యాయ వాదులకు, న్యాయ వాదుల గుమాస్తా లకు ఒకట్లు, రెండు, అయిదు, పదులు, ఇరవై రూపాయల స్టాంపులు అధిక సంఖ్యలో అందించాలి. ముఖ్యంగా ఏదైన సమాచారం కోసం కాని, అప్లికేషన్లుకు గాని కోర్టులందు బత్తాలు లేదా ప్రాసెస్ ఫీజు కట్టాలంటే సదరు స్టాంపులు లభించక ఇబ్బంది పడుతున్నారు. కావున తక్షణమే జిల్లా కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నోటరీ స్టాంపులు ఎక్కువ మొత్తంలో అందించి కొరత తీర్చాలని, త్వరితగతిన కార్యాలయంలో నోటరీ స్టాంపులు అందించాలని అలాగే కోర్టు ఫీ స్టాంపులు రిజిస్టర్ కార్యాలయంలో లభించక బ్యాంకు రుణాలు మరియే ఇతర రుణాలు పొందేందుకు చిన్న చిన్న డాక్యుమెంట్లు తయారు చేయడంలో కోర్టు ఫీజు స్టాంపులు ముఖ్య అవసరం అని న్యాయ వాదులు ఐ. సాయి ప్రసాద్, కె.చంద్రశేఖర్ రెడ్డి మరియు న్యాయ వాద గుమాస్తాలు కె. నాగరాజు, యం.శివకుకుమార్ రెడ్డి కావలికి వచ్చిన జిల్లా రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేశారు.

రేషన్ కార్డులు,ఆధార్ కార్డులు అందజేత

(మొదటి పేజీ తరువాయి)
భద్రత కల్పించాలన్నారు. ప్రతి ఐటీడీఏ కార్యాలయం ఎదుట అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లా డుతూ జిల్లాలో గిరిజనుల పరిస్థితి దారుణంగా ఉందని వారిని అన్ని విధాలుగా ఆదు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని గిరిజనల అభ్యున్నతికి సహకరించాలన్నారు.రాష్ట్రంలో గిరిజనులను పేదరికం నుండి బయటపడేలా మూడు పూటలా సరిగా తిండి అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఓఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రెండు నెలలకాల పరిమితిలో అందరికీ ఆధార్ కార్డులు రేషన్ కార్డులు వచ్చేలా చేయడం జరుగుతుంది అని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు నిరోధానికి అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని అని అన్నారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ తో కలిసి గిరిజన సంక్షేమ విద్యార్థులకు కాస్మోటెక్ కిట్లను అందజేశారు, అదేవిధంగా అంగన్వాడి సిబ్బందికి అవసరమైన స్టడీ మెటీరియల్ సామాగ్రిని అందజేశారు. తదుపరి పలువురు అర్జీ దారుల నుండి సమస్యల పరిష్కారానికి అర్జీలనుస్వీకరించి సంబంధిత అధికారులకు అందజేశారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్తో కలిసి మంత్రి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితు రాలు చెంచమ్మ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీడీ మల్లికార్జున రెడ్డి, ఐసిడిఎస్ పిడి హీన సుజన, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సంధ్యారాణితో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటి

(మొదటి పేజీ తరువాయి)
80 వేలు నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాలిట వరం జి.ఒ.నెంబర్-4 :ప్రశాంతి రెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో తీసుకున్న నిర్ణయం దివ్యాంగుల పట్ల వరమైందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఆమె నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దివ్యాంగులకు సంబంధించిన పారా స్పోర్ట్ చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. విద్యార్హతలను బట్టి ఎలాంటి పోటీ పరీక్షలు లేకుండా దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు కల్పిస్తూ జి.ఒ.నెంబర్-4 విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ గార్లకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పారా స్పోర్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి , నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మాల్యాద్రి నాయుడు , గుంటూరు జిల్లా సెక్రటరీ డాక్టర్ వై శ్రీనివాస్ గౌడ్ .నెల్లూరు జిల్లా సెక్రటరీ కటారి యాదగిరి ,ట్రైన్ ఇంచార్జ్ సురేష్ , ఇంటర్నేషనల్ పారా క్రీడాకారిణి వి భవానీ, ఇంటర్నేషనల్ పారా స్విమ్మింగ్ క్రీడాకారుడు పోరెడ్డి చరిత్, వీల్ చైర్ నేషనల్ క్రికెటర్ పెంచలయ్య క్రీడాకారులు దివ్యాంగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

రప్పా..రప్పా పార్టీ..గొడ్డలి గుర్తు పెట్టుకో జగన్

(మొదటి పేజీ తరువాయి)
మొదటి నుంచి అలవాటేనన్నారు, గతంలో డాక్టర్ సుధాకర్, డ్రైవర్సు సుబ్రహ్మణ్యం, ఉదయగిరి నారాయణ, దుగ్గిరాల కరుణాకర్..ఇప్పుడు సింగయ్యతో పాటు మరొకరు ఏ రోజూ ఆ దళిత కుటుంబాలను జగన్ రెడ్డి కానీ వైసీపీ నాయకులు కానీ ఎందుకు పరామర్శించలేదన్నారు. పరామర్శ పేరుతో అనుమతి తీసుకుంటే దారంతా రోప్ పార్టీ పెడతారా జగన్ రెడ్డి భద్రత కోసం ఆ కార్యక్రమంలో ప్రభుత్వం 679 మంది పోలీసులను నియమించింది జెడ్ ప్లస్ కేటగిరిభద్రతలో ఉండే చంద్రబాబు నాయుడుపై పుంగనూరులో రాళ్లు వేయించాడు. రాళ్లు వేయడమే గాక చంద్రబాబు నాయుడుతో పాటు వందల మంది టీడీపీ కార్యకర్తలపైఅక్రమ కేసులు బనాయించాడు ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు జైళ్లకు పోవడం, ఊళ్లు వదిలి పెట్టిపోవడం జరిగిందిడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను అప్పట్లో నడిరోడ్డుపై కూర్చోపెట్టాడు.విశాఖలో జనసైనికులపైనా రాళ్లు వేయించాడు. యువగళం పాదయాత్ర లో లోకేష్ ను చిత్రహింసలు పెట్టారు. సొంత పార్టీ ఎంపీలను సైతం వదిలిపెట్టకుండా కక్షసాధింపులకు పాల్పడ్డాడు ఎంపీ రఘురామకృష్ణరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వీడియో కాల్ లో చూసి పైశాచిక ఆనందం పొందగా, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిపై గ్రావెల్ దొంగతనం కేసు పెట్టించారు. ఒక సీఎం కుటుంబం, ఆయన సన్నిహితులు అవినీతికి పాల్పడితే ఏ విధంగా చేయొచ్చనేందుకు లిక్కర్ స్కామే నిదర్శనం ఏపీ మద్యం స్కాముకు సంబంధించి అంశాలు పత్రికల్లో పుంఖానుపుంకాలుగా వస్తున్నాయి మద్యం స్కాములో జరిగిన అక్రమాల విలువ అధికారికంగా రూ.3200 కోట్లు అయితే..అనధికారిక విక్రయాలతో కలిపి స్కామ్ విలువ రూ.10 వేల కోట్లపైనే తండ్రి సీఎంగా ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి 43 వేల కోట్లు దోపిడీ చేసి 13 సీబీఐ కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు ఢిల్లీలో రూ.150 కోట్ల లోపు మద్యం స్కాముకే సీఎం,డిప్యూటీ సీఎం, పలువురు ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కీలక నేతలు నెలల తరబడి జైళ్లకు వెళ్లారు.లిక్కర్ స్కామ్లో వెలుగుజూస్తున్న నిజాలు చూస్తే సిట్ అధికారులకే మైండ్ బ్లాక్ అవుతోందన్నారు.రాష్ట్రాభివృద్ధి చెందడం జగన్కు ఇష్టం లేదన్నారు.

సామాన్యులు సైతం అసెంబ్లీకి పంపగలిగిన సత్తా ఉంది : ఆమ్ ఆద్మీ పార్టీ

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం లో అమ్ ఆద్మీ పార్టీ నూతన కార్యాలయంలోకందుకూరు అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వర రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో సామాన్యులను అసెంబ్లీకి పంపించగలిగిన సత్తా ఒక్క అమ్ ఆద్మీ పార్టీకి ఉంది అన్న సంగతి నిన్నటి గుజరాత్ ఫలితాలను చూస్తే అర్థమవుతుంది అని అన్నారు బిజెపి ప్రభుత్వం డబ్బు అధికారం పోలీసులు ఇన్కమ్ టాక్స్ మతం కులం కోసకు సైనికులు త్యాగాలకు సంబంధించిన ఆపరేషన్స్ సింధూర్ నీ కూడా రాజకీయాలకు వాడుకున్న సామాన్య రైతుబిడ్డ ఇటాలియ 17 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం అంటే దేశంలో ప్రజలు తమకు సేవ చేసే సామాన్య నాయకులను ఎన్నుకోవడానికి ఆసక్తి కనిపరుస్తున్నారని మాట్లాడడం జరిగింది. కందుకూరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు 2029లో అడుగుపెట్టడమే లక్ష్యంగా కందుకూరు నియోజకవర్గ అమ్ ఆద్మీ పార్టీ పనిచేస్తుందని మాట్లాడడం జరిగిందికందుకూరు ప్రాంతంలో వ్యవసాయం లేక గ్రామాల నుంచి తీవ్రంగా వలసలు ఉన్న ప్రస్తుత పరిస్థితులలో గ్రామీణ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు పట్టణాలలో కల్తీ ఆహారం మీద అపరిశుభ్ర మీరు వాతావరణం మీద పోరాడటంతోపాటు అమ్ ఆద్మీ పార్టీ విజయానికి మూల కారణాలైన ఉచిత విద్య కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ కార్పొరేట్ స్కూల్లకు దీటుగా ప్రభుత్వ స్కూలు కాలేజీలు తయారు లక్ష్యంగా పనిచేస్తామని చెప్పదలుచుకున్నాముభారత రాజ్యాంగం ప్రకారం ప్రజాప్రతినిధులు పోలీసు అధికారులు మిగతా అధికారులు ప్రజలకు సేవకులు ప్రజలకు సేవ చేయటం కోసమే జీతాలు తీసుకుంటున్నారు అన్న విధంగా ప్రశ్నించే తత్వాన్ని ప్రజలలో పెంచడానికి ప్రజలను చైతన్యం చేయడానికి కృషి చేస్తాము అని మాట్లాడడం జరిగింది. కందుకూరి అసెంబ్లీ పరిధిలో తీవ్రమైన సమస్య విచ్చలవిడిగా బెల్ట్

షాపులు అనుమతులేని రెస్టారెంట్లు కూడా మద్యం సరఫరా చేయడం కూల్ డ్రింక్స్ మాదిరి పేద ప్రజలకు అందిస్తూ పేద ప్రజల రక్తం తాగే విధానం మీద పోరాడడానికి మా మహిళా అధ్యక్షురాలు అయిన టి ఈశ్వరమ్మ పనిచేస్తుంది అని మాట్లాడడం జరిగిందికందుకూరు ప్రాంతంలో చట్ట విరుద్ధంగా పగలు రాత్రి అని తేడా లేకుండా మద్యం అమ్ముతున్న అందరి సమాచారం మా దగ్గర ఉంది కాబట్టి ఇప్పటికైనా అలాంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలను వదిలేస్తే మంచిది అని మాట్లాడడం జరిగింది అలా కాకుండా అధికార పార్టీ అండగా ఉంది అని అడ్డ గోలుగా పేదలకు మద్యం తాపించే కార్యక్రమాలను కొనసాగిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేయడానికి కూడా వెనకాడమని మాట్లాడడం జరిగింది.కందుకూరు అసెంబ్లీ నుంచి గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్న సామాన్యుల పార్టీ అయినా అమ్ ఆద్మీ పార్టీని ఆదరించవలసిందిగా కోరుతున్నాము మాట్లాడడం జరిగింది డబ్బు మద్యం లేని రాజకీయాల కోసం జరుగుతున్న ఈ మా యజ్ఞంలో మీరు కూడా భాగస్వాములై పార్టీ సభ్యత్వం తీసుకోవాల్సిందిగా కందుకూరు ప్రాంత ప్రజలను కోరుతున్నామని మాట్లాడడం జరిగింది.ఈ మీడియా సమావేశంలో అమ్ ఆద్మీ పార్టీ కందుకూరి అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి ఈశ్వరమ్మ పాల్గొనడం జరిగింది.

భూసార పరీక్షలు చేసుకుంటే అధిక దిగుబడులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : రైతులు తమ పంట పొలాల్లో మట్టిని తీసుకొని భూసార పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందువల్ల దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శివజ్యోతి, ఇఫ్కో జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ, ఇందుకూరుపేట ఏడి ఏ రాజ్ కుమార్ ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణలు తెలిపారు. బుధవారం మండలంలోని తిడతా పోలోరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వేసిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించు కోవడం వల్ల భూమిలో ఉన్న నత్రజని శాతం, భాస్వరం శాతం, పొటాషియం, సేంద్రియ కర్బనము, జింక్ లోపం, గంధకము ఎలా ఉన్నాయోనని తీసుకోవచ్చని వారు తెలిపారు. మండలంలోని పంట పొలాల్లో గంధకం శాతం ఎక్కువగా ఉండటం వలన నాటిన వరి చనిపోతున్నదని అందువల్ల గంధకం లేని రసాయనానికి రైతులు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని రైతులకు సూచించారు. పచ్చిరొట్ట ఎరువులు చల్లుకుని, ప్రధాన పంట వరి వేసే ముందు దమ్ము చేసుకుని వరి నాటుకున్నట్లయితే భూసారం పెరిగి రసాయనికి ఎరువుల వాడకం తగ్గుతుందని అందువల్ల ఎరువులపై రైతులు పెట్టే ఖర్చు తగ్గించుకోవచ్చని వారు సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శివ జ్యోతి మాట్లాడుతూ జీవన ఎరువులు అజో స్పైడర్, పాస్పోర్ట్ సాల్వింగ్ బ్యాక్టీరియా, పటాస్ రిలీజింగ్ బ్యాక్టీరియా 5 %ఎశ్రీ% పరిమాణంలో 450కు కృషి విజ్ఞాన కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని వాటిని పంటలలో వాడినట్లయితే రసాయనిక ఎరువులపై పెట్టే ఖర్చు తగ్గ తగ్గించుకోవచ్చని ఆమె తెలిపారు. కావలసిన రైతులు కృషి విజ్ఞాన కేంద్రానికి వచ్చి తీసుకోవచ్చు అని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు కూరగాయ విత్తనాలు తమ వద్ద రైతుకు అందుబాటులో ఉన్నాయని, కూరగాయలు సాగు చేసుకునేందుకు పందిళ్లు రాయితీతో ఇస్తారని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఇఫ్కో జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులతో కలిసి తా %అబ% కూడా పంట పొలాల్లో పర్యటించడం జరుగుతుందని అందువల్ల తమ కంపెనీ విడుదల చేసే నానో డి ఏ పి కొత్తగా విడుదలైన నానో జింకు, నాను సల్ఫర్ ను వరి పైరు పైన పిసికారి చేయించి ఏ విధంగా ఉపయోగపడుతుందో స్ప్రే చేయించి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్న రాణి తదితరులు పాల్గొన్నారు.

జీవో.నెం.1 ని అమలు చేయాలి :ఏఐఎస్ఎఫ్

(మొదటి పేజీ తరువాయి)
విద్యాశాఖ అధికారులకుసమాచారం అందించిన వారు అస్సలు పట్టించుకోలేని పరిస్థితులు ఉండడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు.డీఈఓ స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో కళాశాలలో పుస్తకాలు విక్రయిస్తున్న కార్పొరేట్ ప్రైవేటు పాఠశాల కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అనుమతులు లేకుండా నిర్మాణంలో ఉన్న భవనాలలో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల,కళాశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభమైన కూడా నేటికీ పూర్తి స్థాయిలో విద్యార్థులకు పాఠ్యాంశ పుస్తకాలు అందించలేదు. యుద్ధ ప్రాతిపదికన వెంటనే ఆ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యాంశ పుస్తకాలు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివం వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జీవన్, సుధీర్,సిద్ధూ,సాయి,కోటి,మౌళి,జాన్,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిరావుకు ఉత్తమసేవాపురస్కారం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం మంగమూరు తోటలవద్ద గలభవానిఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛందసేవా సంస్థద్వారా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఆదరణకేంద్రంలో ఆశ్రయం కల్పించి,గత30 సంవత్సరాలుగా వారికిఅందిస్తున్నసేవలను గుర్తించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో తనకు సభ్యత్వం కల్పించినట్లు బోగోలు మండలంసిద్దవరానికి చెందినప్రముఖసంఘసేవకుడుకట్టెపల్లిసింహాద్రిరావుబుధవారంఒక ప్రకటనలోతెలిపాడు.ఈమేరకుమంగళవారంన్యూఢిల్లీలోనిఅవార్డుల ఎంపికకమిటీఈ-మెయిల్ ద్వారాతనకుసమాచారమిచ్చిందన్నాడు. సింహాద్రిరావుఈరికార్డునుసాధించడంపట్లపలువురుప్రజాసంఘాల ప్రతినిధులుఆయనకుఅభినందనలుతెలిపారు.

పేదల పిల్లల మధ్య ఘనంగా మనవడి పుట్టినరోజు

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం నివాసులు ప్రస్తుతం నెల్లూరు లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఒట్టూరు.శ్రీనివాసులు-నీరజ దంపతుల మనవడు, కొడుకు కోడలు సాఫ్ట్వేర్ ఇంజనీర్గా జర్మనీలో విధులు నిర్వహిస్తున్నఒట్టూరు.నవ్యతేజ-శరణ్య దంపతుల కుమారుడైన ఒట్టూరు. లిషాన్ రామ్ మూడవ పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యా ర్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, విశ్రాంత లెక్చరర్ రత్నమ్మ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం వి ఎన్ ప్రసాద రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం వి ఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ ఈ రోజు మూడవ పుట్టినరోజు జరుపుకుంటున్న ఒట్టూరు. షాన్ రామ్కి పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు తమ ఆశీస్సులు కూడా అంద జేస్తూ ఉన్నామని తెలిపారు. ఆ భగవంతుని ఆశీస్సులతో మంచి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూరుతాయని తెలిపారు.

ఐఐఐటీలో విద్యార్థులు విజయ దుందుభి

విశాలాంధ్ర-పలేటివారిపాలెం : మండలంలోని చుండి గ్రామంలో ఉన్న చుండి ఆదర్శపాఠశాల విద్యార్థులు 2025-26 సంవత్సరానికి 11 మంది విద్యార్థులు ఐఐఐటీలో సీట్లు సాధించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పడమటి శ్రీవెంకటేశ్వర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుండి ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ప్రగడ రాకేష్, చెరువుపల్లి సాయి కోటి, మీసాల మనో యజ్ఞం, జయ సంహిత, గువ్వల లోకేష్, గొల్లప్రోలు నవీన్ కుమార్, నిత్యా మాధవి, చుండూరి చైతన్యకృష్ణ, పఠాన్ నిహాల్, పంది దివ్య, కల్లూరి మనోహర్ విద్యార్థులందరికీ నూజివీడు, ఇదుపులపాయ ఐఐఐటీ కాలేజీ నందు సీట్లు లభించినట్లు తెలిపారు. మా పాఠశాల విద్యార్థులు 11 మంది ఐఐఐటీ కాలేజీలలో సీట్లు రావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని పాఠశాలప్రిన్సిపాల్ పడమటి వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దిన ప్రిన్సిపాల్ పడమటి వెంకటేశ్వర్‌కు, పాఠశాల ఉపాధ్యాయులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ట్రిబుల్ ఐటీలో జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కలువాయి : ట్రిబుల్ ఐటీ ఎంపికలలో కలువాయి బివిఎన్ఆర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కె.హర్షిత, సీహెచ్. సంతోష్, జడ్పీహెచ్‌సీ, వీబీ పల్లి పాఠశాలలోని పి.ప్రణవి విద్యార్థినీ ట్రిబుల్ ఐటీలకు ఎంపికయ్యారు. ఆ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు కె.రేణుక జీ. శేషగిరిరావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ అలి, ఏ వెంకటేశ్వర్లు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు గురించి విద్యార్థులకు వివరించి ప్రతి ఒక్క విద్యార్థి కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించే విధంగా ఉపాధ్యాయులకు విద్యార్థితల్లిదండ్రులకు చేయాలని తెలియజేశారు. ట్రిబుల్ ఐటీకు ఎంపికైన కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను.. ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిహెచ్ మల్లికార్జున్ రెడ్డి, జి,పెంచల పుల్లయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్ల బదిలీలను ఆపాలని నిరసన

విశాలాంధ్ర-కలువాయి : రాష్ట్ర సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, కలువాయి మండలంలోని సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లు డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు మలిశెట్టి రమేష్ బాబుకు వినతిపత్రం అందచేశారు.. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్ మీడియాతో మాట్లాడుతూ గ్రామస్థాయిలో మేము పంచాయతీ రాజ్, నీటిసరఫరా,గృహ నిర్మాణ మొదలగు శాఖలలో పనులను క్షేత్రస్థాయిలో చేస్తున్న మాకు ప్రభుత్వం వారు పమోషన్ అవకాశాలు కల్పించాలని, రేషనలైజేషన్ మీద ప్రభుత్వం నుండి సంపూర్ణ స్థాయిలో సమాచారం వచ్చేవరకు బదిలీల ప్రక్రియ నిలిపివేయాలని వారు తెలిపారు.

బద్దెవోలు, కటువపల్లి గ్రామాల్లో పోలం పిలుస్తుంది

విశాలాంధ్ర-మనుబోలు:మండలం లోని బద్దెవోలు,కటువపల్లి గ్రామాల్లో బుధవారం పోలం పిలు స్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవకు ప్రభుత్వ భూమి, డి కే టి పట్టాదారులు, అసైన్మెంట్ రైతులకు కూడా అన్నదాత సుఖీభవ డబ్బులను జమ చేస్తుందని రైతులకు తెలిపారు. అలాగే పచ్చి రొట్టె విత్తనాలను కూడా 50% సబ్సిడీ మీద రైతులకు అందజేశారు. పచ్చిరొట్టి విత్తనాలు కొనుక్కోవలసిన వారు ముందుగా మీ పేరును మీ యొక్క రైతు సేవా కేంద్రంలోని నమోదు చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మనుబోలు రైతులకు మండల వ్యవసాయ అధికారి పచ్చి రొట్టి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు: పచ్చిపాల రామిరెడ్డి రాయపాటి కిరణ్, కలికి రమేష్ రెడ్డి, మారం రెడ్డి రమణారెడ్డి, కలికి వినోద్, శానంపూడి సురేంద్ర రెడ్డి, విఎఎ లు ప్రతాప్, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ (డివార్మింగ్) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-ఉదయగిరి : మూగజీవాల నట్టుల నివారణ కార్యక్రమం ఈనెల 26 నుంచి జూలై 7 వరకు జరగనున్నందున జయప్రదం చేయాలని కావలి వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ మల్లారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలోని రైతు భరోసా కేంద్రంలో వెటర్నరీ సిబ్బందితో ఆయన సమీక్ష సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం బదిలీల్లో భాగంగా వచ్చిన సిబ్బందికి బదిలీపై వెళ్లిన సిబ్బందికి సత్కారాలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శశిధర్ వైద్యులు వినయ్ కుమార్, రాఘవేంద్ర శర్మ పలువురు పాల్గొన్నారు.

ఉపాధి హామీ లోటుపాట్లు, అవక తవకలు గుర్తింపునకు సామాజిక తనిఖీ : అడిషనల్ పీడీ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు, లోటు పాట్లు గుర్తించేందుకే ప్రతిఏడాది సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వ హిస్తున్నామని డ్వామా అడిషనల్ పీడీ ఐ. స్వరూపా రావు తెలిపారు. మంగళవారం రాపూరు స్థానిక మం డల పరిషత్ కార్యాలయం లో 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగాగత ఏడాది ఏప్రిల్ నుంచి 24 మార్చి వరకు మండలంలో 21 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన 1245 అభి వృద్ధి పనులకు గాను డీఆర్‌పీల నివేదిక చదివి వినిపించారు. వేత నాలు రూ.13 కోట్ల 74 లక్షలు, మెటీరియల్ రూ.3 కోట్ల 33 క్షల 95 వేలు ఖర్చు జరిగినట్లు తెలిపారు. రాపూరు మండలంలో ఉన్న 21 గ్రా మ పంచాయితీలలో 71,75,117 /- రికవరీ కి ఆదేశించి నట్లు తెలిపారు. ఈ మేరకు పనులు వారీగా జరిగిన పనులపై సామా జిక తనిఖీ వేదికలో వివరించడం జరిగింది. పలు గ్రామ పంచాయితీ లలో పనుల కొలతలకు, చెల్లింపులకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి, జరిగిన లోటుపాట్లను సభ దృష్టికి సామాజిక తనిఖీ బృందం తీస్కొని వచ్చింది. ఈ సామజిక తనిఖీ వేదికలో ఎంపిడిఓ భవాని,జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, టిడిపి మండ లాధ్యక్షులు దండొలు వేంకటేశ్వర రెడ్డి,జనసేన పార్టీ రాపూరుమండల వీరమహిళ అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ ఆఫీ సర్ విజ యలక్ష్మి, ఏపిడి గాయత్రి దేవి, అం బుడ్స్ మెన్ వెంకట రెడ్డి, ఎస్టీఎం కన్నయ్య, ఎస్ఆర్పీ కె. చంద్ర మోహన్, ఏపీవోలు, డ్వామా, ఈసీలు, టిఏలు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లు, సామజిక తనిఖీ బృంధం సభ్యులు పాల్గొన్నారు.

పీజీ ఈసెట్ ఫలితాల్లో కలువాయి విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-కలువాయి : ఎంటెక్, ఎం ఫార్మసీ తదితర కోర్సులో ప్రవేశానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖపట్నం వారు నిర్వహించిన పీజీ ఈసెట్‌లో కలువాయి చెందిన చల్లా నరేంద్రనాథ్ రెడ్డి కంప్యూటర్ సైన్స్ విభాగంలో 15వ ర్యాంకు సాధించాడు.ఈ విద్యార్థి అనంతపురం లోని జేఎన్టీయూలో బీటెక్ సైన్స్ కోర్సును పూర్తి చేశాడు. ఆ విద్యా ర్థులను పలువురు అభినందించారు.

సింగిల్ కార్డ్ జాబ్ కార్డులు గుర్తించండి :ఎంపీడీవో

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీల సింగల్ జాబ్ కార్డులను గుర్తించాలని స్థానిక ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో స్త్రీ శక్తి భవనంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీల కుటుంబానికి ఒక జాబ్ కార్డు మాత్రమే ఉండాలని సూచించారు. పండ్ల తోటల పెంపకం, నీటి కుంటలు ఏర్పాటుకు నిర్దేశించిన లక్ష్యాలను సిబ్బంది సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులకు గాయాలు

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలులోని జాతీయ రహదారిపై వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద మోటార్ సైకిల్ బోల్తాపడటంతో బుధవారం తండ్రి కొడుకులు తీవ్ర గాయాలయ్యాయి. చెర్లోపల్లి చెందిన బల్లి సుబ్రహ్మణ్యం, ఆయన కొడుకు చిరంజీవి మోటార్ సైకిల్ పై గూడూరు కి వెళ్తు వీరంపల్లి క్రాస్ రోడ్ వద్ద రోడ్డు దాటుతుండగా మోటార్ సైకిల్ అదుపుతప్పి బోల్తాపడి పొదల్లోకి దూసుకుపోయింది. దీనితో చిరంజీవికి సుబ్రమణ్యం కు గాయాలైనవి.వీరిని 108 లో చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కలువాయి,తెలుగు రాయపురంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-కలువాయి : మండలంలోని తెలుగు రాయపురం,కలువాయి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు, మండల వ్యవసాయ అధికారులు రైతు లకు అన్నదాత సుఖీభవ సాయిల్ శాంపిల్స్, ప్రస్తుతం మండలంలోని ఉన్న పైర్లు, యాజమాన్య పద్ధతులు గురించి రైతులతో చర్చించి వాటికి తగు సూచనలు ఇచ్చారు. యూరియా కొరత లేకుండా చూస్తామని రైతులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సిహెచ్,కళారాణి, పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల్లో కందుకూరు జర్నలిస్టులు

విశాలాంధ్ర-కందుకూరు : బుధవారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సభలో కందుకూరు జర్నలిస్టు సంఘ నాయకులు పాల్గొన్నారు పాల్గొన్న వారిలో కొల్లూరి హరిబాబు ఉప్పుటూరి మాధవరావు ద్రోణాదుల అశోక్ నాగభూషణం ఆనందమోహన్ నవ్వులూరి సుధీర్ కంచర్ల మల్లికార్జున కామేపల్లి రమణయ్య గుర్రం ఆదినారాయణ బొమ్మల ధర్మయ్య బల్లేపల్లి మాల్యాద్రి చంద్రమోహన్ రమణయ్య పాల్గొన్నారు.

వెపినాపి గిలక పాడులో పోలం పిలుస్తుంది

విశాలాంధ్ర- రాపూరు: మండలంలోని వెపినాపి, గిలక పాడు గ్రామాల్లో బుధవారం పోలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోముసుందరం రైతులకు సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యతను వివరించారు. రసాయన ఎరువుల వాడకం వల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. అధిక మోతాదులో రసాయన ఎరువుల ను కుమ్మరించటం వల్ల భూభౌతిక స్థితి దెబ్బతిని నేల సారం క్షీణిస్తుం దని. భూమిలో రసాయన ఎరువులు ముఖ్యంగా భాస్వరం నిల్వలు పెరిగిపోయి మొక్కల్లో సూక్ష్మ పోషక లోపాలు కనిపిస్తున్నాయని చెప్పారు. కాంప్లెక్స్ ఎరువుల్లోని భాస్వరం మొక్కలకు 20 శాతం అందితే మిగిలిన 80 శాతం భూమి లో పెరుకుపోతుందని.ఈ భాస్వరం నిల్వలను ఇలాగే వదిలేస్తే పంటల మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని. ఈ నిల్వలను జీవన ఎరువుల ద్వారా కరిగించి పైర్లకు అందేలా చేయవచ్చని.ఈ నిల్వల ను పంటలకు ఉపయోగించుకోగ లిగితే రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటు నేల మళ్లీ అధిక భాస్వరం లేకుండా ఆరోగ్యవంతంగా మారుతుందన్నారు. నేలలో పేరుకు పోయిన భాస్వరాన్ని కరిగించేందుకు జీవన ఎరువులు ఉపయోగడ పడతా యన్నారు. ఈ జీవన ఎరువుల్లో పీఎస్‌బీ అనే సూక్ష్మజీవులు ఉంటా యన్నారు. ఈ జీవన ఎరువులను వాడడంతో భూమిలోని భాస్వరం కరిగి పంటలకు అందుతుందన్నారు. దీంతో జీవన ఎరువులు వాడడం ద్వారా 10 నుంచి 25 శాతం కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించ వచ్చన్నారు.

గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు: వరల్డ్ విజన్ ఇండియా కందుకూరు ఏడిపి ఆధ్వర్యంలో రెండు అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో ఎనిమియా, సివియర్ కాంప్లికేషన్స్‌తో బాధపడుతున్న ప్రెగ్నెంట్ ఉమెన్స్ 30 మందికి ఫుడ్ బిస్కెట్ సరుకులు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ పద్మజ అదేవిధంగా మెడికల్ ఆఫీసర్స్ స్టెల్లా కారుణ్య, బ్యూల గ్రేస్ అదే విధంగా పి హెచ్ ఏన్ పద్మావతి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డివ్యూటి డిఎమ్ హెచ్ ఓ పద్మజ మాట్లాడుతూ గర్భవతి మహిళలు గర్భం దాల్చిన నాటినుండి పోషక విలువలు గల సమతుల్యత వుండే ఆహారం తినడం ఆరోగ్యనికి మంచిదన్నారు. రోజుకో కోడిగుడ్డు పాలు, ఆకు కూరలు, తినడం వలన రక్త హీనత, ఐరెన్ లోపం లేకుండా వారి యొక్క ఆరోగ్యం మెరుగువడి సుఖప్రసవం జరుగుతుందన్నారు.వరల్డ్ విజన్ సంస్థ పోషక విలువలు కలిగిన 10 రకాల సరుకులు గర్భిణీ స్త్రీలకు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వరల్డ్ వారికి మా డిపార్ట్మెంట్ తరుపున ఎప్పుడు సహాయ సహకారాలు వుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, వరల్డ్ విజన్ ప్రోగ్రాం ఆఫీసర్ కె యెషయా వారి స్టాఫ్,ఆశా వర్కర్స్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

రామిరెడ్డి పల్లి లోచెత్త బుట్టలు పంపిణీ



విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని సచివాలయం -3(మద్దెలమడుగు) సచివాలయం పరిధిలోని రామిరెడ్డిపల్లిలో టీడీపీ నాయకులు గోర్ల వెంకటేశ్వర్లు యాదవ్, పల్లమాలమల్లేశ్వర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి పావని ఆధ్వర్యంలో బుధవారం రామిరెడ్డి పల్లిలో ప్రతి కుటుంబానికి చెత్త వెసుకోనెందకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అస్టెంట్ సుబ్రమణ్యం సచి వాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్‌గా నెల్లూరు వాసి నరసింహులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. కలువాయి మండలంలో జన్మించారు. కుల్లూరులో పదవ తరగతి వరకు చదువుకున్నారు. నెల్లూరు లోని కెఏసి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ వరకు చదివారు. తరువాత శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ చదువుకున్నారు. తరువాత ఎలక్ట్రిసిటీ బోర్డు లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా 1992లో జాయిన్ అయ్యారు. తరువాత అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా, డివిజనల్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా చీఫ్ ఇంజనీర్‌గా దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ తిరుపతిలో పనిచేసారు తరువాత రాష్ట్ర విభజన లోతెలంగాణ రాష్ట్రానికి వెళ్లారు. ఇప్పుడు తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ ప్పంపిణీ సంస్థడైరెక్టం (ఆపరేషన్స్)గా ఇవాళ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. విజయన్, జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ కార్మిక సంఘాలు, అసోసియేషన్ లు వారికి శుభాకాంక్షలు తెలియచేసారు.

కంచర్ల రామయ్యకు మంత్రులు గొట్టిపాటి, స్వామి నివాళులు

విశాలాంధ్ర-కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విద్యా రంగానికి కంచర్ల రామయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. ఇటీవల కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య పరమపదించారు. ఈ మేరకు బుధవారం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, అశోక్ రెడ్డి, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య తదితరులు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను పరామార్శించారు. ఈ సందర్భంగా కంచర్ల రామయ్య చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల రామయ్య విద్యా రంగానికి అందించిన సేవలను నేతలు స్మరించుకున్నారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

డీన్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు : మత్స్య కళాశాల అసోసియేట్‌న్ బాలసుబ్రమణ్యం పై రీఎంప్లాయిమెంట్ విధానంలో నియమితుడైన ప్రొఫెసర్ దాడి చేసిన సంఘటనపై యూనివర్సిటీ అధికారులు ఆయనపై చర్యలు చేపట్టాలని మస్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి కళాశాల ఎదుట బుధవారం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ బాలసుబ్రమణ్యం తన విధులను నిర్వహిస్తున్న సమయంలో కింద ఇటీవల రిటైర్ అయిన ప్రొఫెసర్ నియమితులైనడని వారు తెలిపారు. మద్యం సేవించి రీఎంప్లాయిమెంట్ ప్రొఫెసర్ బాలసుబ్రమణ్యం పై దాడి చేశాడని ఈ విషయంపై ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని తెలిపారు. తక్షణం అతనిపై చర్యలు తీసుకుని అసోసియేట్ ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం కు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయం తమ యూనివర్సిటీ అధికారులకు కూడా తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.

బాలికను వాతలు పెట్టి హింసించడం అమానవీయ సంఘటన :మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సెల్ ఫోన్ అపహరించిందనే అనుమానంతో అకారణంగా పదేళ్ల బాలికను వాతలు పెట్టి హింసించడం అమానవీయ సంఘటన అని,బాధిత బాలిక బాధ్యతను ప్రభుత్వం పూర్తిగా తీసుకుంటుందని, ఆమెకు అన్ని విధాల అండగా ఉంటామని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. బుధవారం అపోలో ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆనంద్ తో కలిసి బాలికను మంత్రి సంధ్యారాణి పరామర్శించారు. బాలిక ఆరోగ్య స్థితిగతులను వైద్యులను అడిగి ఆమె తెలుసుకున్నారు. బాలిక త్వరగా కోలుకునేలామెరుగైన వైద్యం అందించాలని ఆమె వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మీడియాతోమాట్లాడుతూ ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం కాకర్ల దిబ్బలో సెల్ ఫోను దొంగిలించిందని అనుమానంతో బాలికను పక్కింటి వారు వాతలు పెట్టి హింసించడం అత్యంత క్రూరమైన చర్య అని, ఇలాంటి సంఘటనలు చూస్తుంటే మానవత్వం మంటగలిసి పోయిందా అనే బాధ కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధను వ్యక్తం చేశారని, వారి ఆదేశాల మేరకు బాలికను పరామర్శించి ప్రభుత్వం తరఫున 50వేలు అందించామని చెప్పారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సూచనల మేరకు ఆ బాలికకు అవసరమయ్యే పూర్తి విద్యను ఉచితంగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆమె చెప్పారు. మంత్రి వెంట స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జునరెడ్డి, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్ తదితరులు ఉన్నారు.

మంత్రులు రామా నాయుడు, నారాయణలను కలిసిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విజయవాడ లోని వారి కార్యాలయాల్లో బుధవారం కలిశారు. కావలి పట్టణ నడిబొడ్డున మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డు పై ఏర్పాటు చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు జాతి ఆణిముత్యం వంగవీటి మోహనరంగా కాంశ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జులై 2వ తేదీన జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొనవలసినదిగా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి, కావలి కాపు నేతలు, రంగా అభిమానులు మంత్రులను ఆహ్వానించారు. తప్పక విచ్చేస్తానని మంత్రులు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, దేవరకొండ శ్రీను, ఆళ్ల శ్రీను, ఇస్కా విక్రం రెడ్డి, జనసేన నాయకుడు సిద్దు, కాపు నేతలు, రంగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీ జనుము విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర- కందుకూరు : కొండి కందుకూరు పలుకూరు గ్రామా లలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ముందుగా రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకున్న రైతులకు రాయతీ జనుము విత్తనా లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నాయకులు నార్నె రోశయ్య, బిజెపి నాయకులు పొన్నం భాస్కర్ క్రిస్టి యన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి సర్పంచ్ శ్రీనివాసులు, విఏఏలు రైతులు పాల్గొన్నారు.

మండల కేంద్రాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయండి :జనసేన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరుకి విచ్చేసిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యా రాణిని ని కలెక్టరేట్‌లో జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కక్షపూరితంగా వైసిపి ప్రభుత్వం ఆపేసిన 16 గిరిజన సంక్షేమ పథకాలను తిరిగి కూటమి ప్రభుత్వం అమలులోకి తీసుకొని వచ్చి ప్రజల పక్షాన నిలబడింది. గిరిజనుల అభివృద్ధి కోసం మంత్రి చేస్తున్న సేవా అభినందనీయమని తెలిపారు. కోవూరు,సర్వేపల్లి నియోజకవర్గాలలో ఇంకా ఆధార్ కార్డు, సంక్షేమ పథకాలకు నోచుకోలేదు. సర్వేపల్లి థర్మల్ ప్లాంట్, యాష్ పాండ్స్ వల్ల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న గిరి పుత్రులను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఆధార్ కార్డు లేని ప్రతి గిరి పుత్రులకు ఆధార్ కార్డులు ఏర్పాటు చేసేందుకు ప్రతి మండలంలో కూడా ప్రత్యేకంగా గిరి పుత్రుల కోసం ఆధార్ కార్డు సెంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్నాయకులునూనెమల్లికార్జునయాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,జిల్లా కార్యాలయం ఇన్చార్జి జమీర్,పోలయ్య, జిల్లాసంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, గుర్రం కిషోర్,సుధా మాధవ్,రుషి యాదవ్,వెంకీ,శరవణ, వెంకట్ యాదవ్, కృష్ణమోహన్ రెడ్డి, సురేష్, శ్రీకాంత్,హరి తదితరులు పాల్గొన్నారు.

కోవూరు ఎమ్మెల్యేఆదేశాలతో

వడ్డిపాలెంలో మురుగు సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కొడవలూరు మండలం పాత వంగల్లు పంచాయతీ వడ్డిపాలెం గ్రామంలో ఎన్నో ఏళ్ల మురుగు సమస్యకు పరిష్కారం దొరికింది. అనేక సంవత్సరాల నుండి కాలువ పనులు చేపట్టకపోవడంతో గ్రామంలో నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్, వర్షపు నీరు, పొలాల నుంచి వచ్చేటువంటి పులక నీరు అన్నీ కూడా ఈ కాలవగుండానే ప్రవహించే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ సమస్యను గ్రామస్తులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో వెంటనే స్పందించిన ఆమె. తక్షణం మురుగు పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే అధికారులు బుధవారం గ్రామంలో కాలువ పనులు చేపట్టారు. దాంతో ఏళ్ల సమస్యను పరిష్కరించడంపై వడ్డిపాలెం గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమకు అపరిశుభ్రత, రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకున్నారన్నారు.

కాంగ్రెస్ విధించిన అత్యవసర పరిస్థితి చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు

నెల్లూరు జోనల్ ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి

విశాలాంధ్ర-కావలి : భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన బుధవారం నాడు పట్టణంలోని శ్రీ విశిష్ట జూనియర్ కళాశాల నందు కాంగ్రెస్ విధించిన అత్యవసర పరిస్థితి చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సెమినార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ మరియు ఎమర్జెన్సీ డే కార్యక్రమం కన్వీనర్ గుత్తా అశోక్ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాటి చేదు ఘటనలను ఆ చీకటి రోజులపై నేటి తరానికి తెలియజేసే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీ సమయంలో అప్పటి కాంగ్రెస్ ఇష్టానుసారంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని తెలిపారు. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ వ్యవహరించిన నియంతృత్వ ధోరణి నాటి అమానుష ఘటనలను నేటి యువతరానికి ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. 21 నెలలపాటు కొనసాగిన ఎమర్జెన్సీ కాలంలో లక్షలాదిమంది జైలు పాలు అయ్యారని అసలు దేశమే ఒక జైలుగా మారిందని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రశ్నించిన ప్రతి ఒక్కరూ జైలు పాలయ్యారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఓ చీకటి ఘట్టం అని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం ఒక మంచి పరిపాలన అందిస్తుందని, ప్రజాస్వామ్యం విలువలకు కట్టుబడి ప్రజా సంక్షేమం, ప్రజల అభివృద్ధి, వికసిత్ భారత్ కొరకు నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, అంచిపాక కమల, జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం ,ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పల్లపు చిట్టిబాబు, కూరాకుల సవీంద్ర, కోడూరు మురళీకృష్ణ, గుడిపల్లి ప్రసన్నకుమార్ ,మట్ట మల్లికార్జున, పసుపులేటి సుధాకర్, ఉప్పాల ఎల్లయ్య, దేవాండ్ల రాకేష్, నెల్లూరు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.